

http://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి తెలుగు

సంచలన తెలుగు దినపత్రిక


రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 177 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు బుధవారం, అక్టోబరు 28, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram



ఆర్నబ్ తుఫాన్ పునరావాస శిబిరాల్లో ఆహారం, తాగునీరు

సిద్ధం చేయండి..!!

ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని వివిధ జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్సు
తుఫాన్ ప్రస్తుత పరిస్థితి, ముందస్తు సన్నద్ధతా చర్యలపై పలు సూచనలు
ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి.. : సీఎం చంద్రబాబు

అమరావతి : ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. తుఫాన్ ప్రభావంపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఈరోజు (మంగళవారం) ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అలాగే, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని వివిధ జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్సులో మాట్లాడారు. వివిధ జిల్లాల్లో ఆర్నబ్ తుఫాన్ చూపనున్న ప్రభావం, భారీ వర్షాల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రస్తుత పరిస్థితి, ముందస్తు సన్నద్ధతా చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కాకినాడ సమీపంలోని యానాంకు 167 కిలోమీటర్ల దూరంలో ఆర్నబ్ తుఫాన్ కేంద్రీకృతమైందని అధికారులు తెలిపారు. **ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..** గడచిన ఆరు గంటలుగా యానం తీరం వైపుగా 23 కిలోమీటర్ల వేగంతో తుఫాన్ కదులుతోందని అధికారులు వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుఫాన్ పునరావాస శిబిరాల్లో ఆహారం, తాగునీరు వంటివి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశించారు.

పూర్తి వివరాలు 2వ పేజీలో



వైకాపా 2.0 చూపిస్తే..

మేం 10X చూపిస్తాం..!!

: పవన్ కల్యాణ్

వైకాపా 2.0 చూపిస్తే.. ఎన్డీయే 10X చూపిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. వైకాపా 1.0 హయాంలో వారి హింసను ధైర్యంగా ఎదుర్కొన్నామన్నారు. వైకాపా హింసను ఎదుర్కొని ప్రజలకు అండగా ఎలా నిలబడాలో తమకు తెలుసన్నారు. రాజకీయ నాయకులు మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని, అంతేగానీ హెచ్చరికలు సరికాదన్నారు. మరోవైపు, వైకాపా నేతల తీరుతో సమాజం నష్టపోతోందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

..2వ పేజీలో

తుఫాన్ సహాయక చర్యల్లో

నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో వికేంద్రీకరణకు పెద్దపీట..

వేస్తున్నాం..!!

'ట్రిపుల్ ఇంజిన్' సర్కార్‌తోనే అభివృద్ధిలో స్పీడ్

- తాము చేస్తున్న అభివృద్ధిని గొడ్డలి పార్టీ సహించలేకపోతోంది
- స్థానిక ఎన్నికల నిర్వహణ ఆ పార్టీకి ఇష్టం లేదన్నారు...
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతో విధ్వంసానికి పాల్పడ్డారు
- స్థానిక ఎన్నికల్లో మంచి చెడులను విశ్లేషించి ప్రజలు ఓటు వేయాలి
- రాష్ట్రం అభివృద్ధి చెందడం వైకాపాకు నచ్చదు..
- బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే గొడ్డలి పార్టీ సహించలేకపోయింది
- ఇప్పుడు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి నిధులు రావు
- వైకాపాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం ఏమాత్రం నచ్చదు..
- ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారు
- అసత్యాలు ప్రచారం చేయడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుంది...
- జగన్ రెండు రోజులు ఇక్కడ తిరిగి అబద్ధాలన్నీ చెప్పి బెంగళూరు వెళ్తారు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, సేవ మాకు చాలా ప్రధానమైనవి
- గొడ్డలి పార్టీకి కావాల్సింది విధ్వంసమే తప్ప సంక్షేమం, అభివృద్ధి కాదు
- నేను హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నప్పుడు చాలా విమర్శలు వచ్చాయి
- వాటికి భయపడనందునే తెలంగాణ నంబర్ వన్ ఎకానమీ అయింది
- రాయలసీమ నాలెడ్జ్ ఎకానమీ, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారవుతోంది
- వైకాపా పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు..
- కేవలం బటన్ నొక్కడానికే పరిమితం కాకుండా మెరుగైన సంక్షేమం అందిస్తున్నాం
- పోలవరం పూర్తయితే కృష్ణా జలాలు రాయలసీమకు ఇచ్చే అవకాశం ఉంటుంది
- తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




అమరావతి: తాము చేస్తున్న అభివృద్ధిని గొడ్డలి పార్టీ సహించలేకపోతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. స్థానిక ఎన్నికల నిర్వహణ ఆ పార్టీకి ఇష్టం లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతో విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో మంచి చెడులను విశ్లేషించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కూటమి నేతలు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి చంద్రబాబు మాట్లాడారు.

రాష్ట్రం అభివృద్ధి చెందడం వైకాపాకు నచ్చదు... "బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే గొడ్డలి పార్టీ సహించలేకపోయింది. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి నిధులు రావు. అభివృద్ధి నిలిచిపోయే పరిస్థితి వస్తుంది. వైకాపాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం ఏమాత్రం నచ్చదు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారు. అసత్యాలు ప్రచారం చేయడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుంది. జగన్ రెండు రోజులు ఇక్కడ తిరిగి అబద్ధాలన్నీ చెప్పి బెంగళూరు వెళ్తారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, సేవ మాకు చాలా ప్రధానమైనవి. గొడ్డలి పార్టీకి కావాల్సింది విధ్వంసమే తప్ప సంక్షేమం, అభివృద్ధి కాదు. హింసకు ప్రతి హింస సమాధానం కాదు..

2 లో

అర్నబ్ తుపానుపై యంత్రాంగం అప్రమత్తం: సీఎం

నిన్నటి వరకు ఎల్‌నినో.. ఇప్పుడు అర్నబ్ తుపాను ప్రభావం వస్తోంది. బుధవారం మధ్యాహ్నానికి తీరం దాటే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఇప్పటికే కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశముంది. 135 నుంచి 145 కి.మీ వేగంతో ఈదురుగాలుల ప్రభావం ఉంటుంది. ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాం. అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉంది" అని చంద్రబాబు తెలిపారు.



స్థానిక ఎన్నికల వ్యవహారంలో వైకాపాకు...

సుప్రీంలో ఎదురుదెబ్బ..!!

నామినేషన్ల గడువు పెంచాలన్న ఆ పార్టీ అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది

- 'ఎన్నికలు వాయిదా వేయాలన్న మీ ట్రాప్‌లో పడబోం..
- గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలన్నీ పాటించాం
- రాష్ట్ర ఎన్నికల సంఘం.. న్యాయస్థానం దృష్టికి తెచ్చింది
- నామినేషన్ల సమయం ముగిసినందుకున ఇక ఎన్నికల్లో పోటీ చేయండి
- వైకాపా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ముగించింది

దిల్లీ: స్థానిక ఎన్నికల వ్యవహారంలో వైకాపాకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నామినేషన్ల గడువు పెంచాలన్న ఆ పార్టీ అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'ఎన్నికలు వాయిదా వేయాలన్న మీ ట్రాప్‌లో పడబోం' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలన్నీ పాటించామని రాష్ట్ర ఎన్నికల సంఘం.. న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. నామినేషన్ల సమయం ముగిసినందుకున ఇక ఎన్నికల్లో పోటీ చేయండి అంటూ.. వైకాపా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ముగించింది.



పులివెందల నుంచే ప్రజాస్వామ్య పరిరక్షణ

సమరం!

ఓటింగ్ రోజు నేనే బూతులోకి వస్తా.. అన్యాయం చేయడానికి వస్తే రండి - వై.ఎస్ జగన్

నామినేషన్ల అడ్డంకులపై ధ్వజం.. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా

పులివెందల అక్టోబరు 27, తెలుగు : ఎన్నికల్లో ప్రత్యర్థులను పోటీకి రానివ్వకుండా అడ్డుకోవడమే ప్రజాస్వామ్యమా..? నామినేషన్ల దశలోనే అడ్డంకులు సృష్టించి, ఏకగ్రీవాల పేరుతో విజయాలు ప్రకటించుకోవడమేనా ప్రజాస్వామ్య పరిరక్షణ..? అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార కూటమిపై విమర్శలు గుప్పించారు. పులివెందల నుంచే ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. మంగళవారం పులివెందలలో పార్టీ నేతలు, కార్యకర్తలు, మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ దుష్యంత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, వైకాపా మండల నాయకులు,

..2వ పేజీలో

తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్..

గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్ భారీ ప్లాన్!

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది.



హైదరాబాద్, : రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్-2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగంగానే

..2వ పేజీలో

రాష్ట్రంలో వికేంద్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం..!!

(మొదటిపేజీ తరువాయి) సహనం అవసరం. నేను హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నప్పుడు చాలా విమర్శలు వచ్చాయి. వాటికి భయపడనందునే తెలంగాణ నంబర్ వన్ ఎకానమీ అయింది. రాష్ట్రంలో వికేంద్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలి. రాయలసీమ నాలెడ్జ్ ఎకానమీ, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారవుతోంది. వైకాపా పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. మేం అధికారంలోకి వచ్చాక పెంచలేదు. కేవలం బటన్ నొక్కడానికే పరిమితం కాకుండా మెరుగైన సంక్షేమం అందిస్తున్నాం. పోలవరం పూర్తయితే కృష్ణా జలాలు రాయలసీమకు ఇచ్చే అవకాశం ఉంటుంది.

ప్రత్యక్ష ఎన్నికలతో స్థిరమైన నాయకత్వం... మేం పెత్తందారులం కాదు.. ప్రజా సేవకులం మాత్రమే. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి. ప్రజలు మంచి చెడులను విశ్లేషించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలి. ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అడుగుతున్నాం. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంలోనూ



కూటమికి అవకాశం ఇస్తే అభివృద్ధిలో స్పీడ్ పెరుగుతుంది. ప్రత్యక్ష ఎన్నికలతో నాయకత్వం స్థిరంగా ఉంటుంది. మంచి నాయకులను ఎన్నుకోవచ్చు. విద్యావంతులు, యువత, నీతి నిజాయతీ గలవారికి అభ్యర్థులుగా అవకాశం కల్పించాం. సార్వత్రిక ఎన్నికల్లోనూ చేయనంత కసరత్తు ఇప్పుడు చేశాం. ఓటు వేసే ముందు ఎవరు న్యాయం చేస్తారో ప్రజలు ఆలోచించాలి. 2024 ఎన్నికల కంటే ఎక్కువ మెజారిటీ ఇవ్వాలి. అభివృద్ధి జరగాలంటే స్ట్రైక్ రేట్ పెరగాలి. కూటమిలో బీఫాం ఎవరికి ఇస్తే వారికే పనిచేయాలి. నామినేషన్లు వేసిన మిగిలిన వారికి న్యాయం చేస్తాం. ఎన్నో అడ్డంకులను దాటి ముందుకెళ్తున్నాం. ప్రజల భాగస్వామ్యం కూడా చాలా ముఖ్యం. జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారం ఉండాలి. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందితేనే సుస్థిర సమాజం ఉంటుంది. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి.. జీవన ప్రమాణాలు పెరగాలి.

తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్..

ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ




తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించనున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా గ్లోబల్ సమ్మిట్‌ను రేవంత్ సర్కార్ నిర్వహించనుంది. ప్రధాన సమ్మిట్‌కు 1,500కు పైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులకు ఆహ్వానాలను అందించనున్నారు. ఇప్పటికే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ రోడ్‌షోలు నిర్వహించిన విషయం తెలిసిందే. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకు పైగా కంపెనీలు, సంస్థలకు ఆహ్వానాలను అందించనున్నారు. ఫ్యూచర్ సిటీలో 25 సెక్టార్లుగా ప్రధాన సమ్మిట్ వేదికను విభజించారు. ప్లీనరీలు, సెమినార్లు, చర్చలు, ఒప్పందాల కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రతినిధుల కోసం రవాణా, వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రతినిధికి సమన్వయ బాధ్యతల కోసం సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పనే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

తుఫాన్ సహాయక చర్యల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా

చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్

ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. తుఫాన్ సన్నద్ధతపై కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.



అమరావతి : ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. తుఫాన్ సన్నద్ధతపై కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఆర్నబ్ విపత్తును సమర్థంగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రాణ నష్టం జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇవాళ సాయంత్రంలోపు తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశం చేశారు.

తుఫాన్ ప్రభావిత ఆవాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలి..

92 తుఫాన్ ప్రభావిత ఆవాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలకు లోటు లేకుండా చూడాలని మార్గనిర్దేశం చేశారు. ఏలేరు వరద ప్రవాహంపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్, రహదారులు, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. సహాయక చర్యల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

వినోదమా.. విషాదమా? ఇలాంటి నిర్లక్ష్యంతో మీ ప్రాణాలకే ముప్పు: సజ్జనర్ పోస్టు

ఇయర్‌ఫోన్ పెట్టుకొని నిర్లక్ష్యంగా రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని రైలు ఢీకొట్టింది. ఇటీవల హైదరాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన వీడియోను షేర్ చేస్తూ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్ ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిండు జీవితం కంటే ఆ



ఫోన్ కాల్ అంత అత్యవసరమా, ఇంట్లో ఎదురుచూసే కుటుంబ సభ్యుల కంటే ఆ పాటలు అంత ముఖ్యమైనవా? ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. "ఆధునికత పేరుతో చెవులకు తగిలిం చుకుంటున్న ఇయర్ ఫోన్లు వినోదాన్ని పంచుతున్నాయా? లేదంటే కళ్లముందే పొంచి ఉన్న మృత్యు కేకను కూడా వినిపించకుండా ప్రాణాల్ని కబళించే మాయా తెరగా మారుతున్నాయా? రైల్వే ట్రాక్ పక్కన బయట ప్రపంచంతో సంబంధం లేకుండా ఫోన్ మాట్లాడుతూ నడుస్తున్న ఓ వ్యక్తిని వెనక నుంచి వేగంగా దూసుకొచ్చిన రైలు క్షణాల వ్యవధిలో ఢీకొట్టిన ఈ హృదయ విదారక దృశ్యం ఎవరి గుండెలనైనా బరువెక్కించక మానదు. హైదరాబాద్ బొల్లారం సమీపంలో ఇటీవల జరిగిందీ ప్రమాదం. క్షణకాలం ఏమరుపాటు, మితిమీరిన అజాగ్రత్త ఎంత ముప్పు తెస్తుందో చెప్పేందుకు ఇంతకంటే నిదర్శనం మరొకటి ఉండదు. భీకరమైన శబ్దంతో రైలు దూసుకొస్తున్నా, హారన్ మోగుతున్నా గ్రహించలేనంతగా పరధ్యానంలో మునిగిపోవడం తీవ్ర విషాదాలకు దారితీస్తోంది" "ఇది కేవలం రైల్వే ట్రాక్‌ల వద్దే కాదు, రోడ్లపై వాహనాలు నడుపుతున్నప్పుడు కూడా నిత్యం ప్రాణాల మీదకు తెస్తున్న భయానక వాస్తవం. బైక్‌లు, కార్లు డ్రైవ్ చేస్తూ ఇయర్ ఫోన్లలో మాట్లాడటం లేదా సంగీతం వినడం వల్ల పరిసరాల పట్ల స్పృహ కోల్పోయి, వెనక నుంచి వచ్చే వాహనాల హారన్లు గానీ, అత్యవసర అంబులెన్స్ సైరన్లు గానీ వినబడక తమ ప్రాణాలకే కాకుండా తోటి వాహనదారుల ప్రాణాలకూ కొందరు ముప్పు తెచ్చిపెడుతున్నారు. నిజానికి ఈ సృష్టిలో ప్రాణానికి మించిన అత్యవసరమైన ఫోన్ కాల్ ఏదీ ఉండదు. అలాగే, జీవితాన్ని మించిన వినోదమూ మరొకటి లేదు. మీరు మాట్లాడుతున్న ఫోన్ కాల్‌ను కాసేపు ఆపవచ్చు, వింటున్న పాటను తర్వాతైనా వినవచ్చు, కానీ ఆ క్షణిక నిర్లక్ష్యానికి ఒక్కసారి ప్రాణం గాల్లో కలిసిపోతే ఏ శక్తీ తిరిగి తీసుకురాలేదు. ఆ తర్వాత మీ కుటుంబానికి మిగిలేది జీవితాంతం తీరని శోకం, అంతులేని వేదన మాత్రమే" "ముఖ్యంగా యువత ఈ భ్రమల నుంచి తక్షణమే బయటకు రావాలి. రోడ్లపై నడుస్తున్నప్పుడు, వాహనాలు నడిపేటప్పుడు, రైల్వే ట్రాక్‌ల సమీపంలో ఉన్నప్పుడైనా ఇయర్‌ఫోన్లు వాడే ప్రాణాంతక అలవాటును తక్షణమే మానుకోవాలి. రోడ్లు, రైల్వే ట్రాక్‌లు అనేవి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన ప్రదేశాలు తప్ప అలసత్వానికి తావిచ్చే వేదికలు కావు. కాస్త ఆలోచించండి, బాధ్యతగా మెలగండి, నిండు ప్రాణాలను నిర్లక్ష్యానికి బలిచేయకండి. మీ రాక కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న మీ కుటుంబాన్ని గుర్తుంచుకోండి" అని సజ్జనార్ తన పోస్టులో విజ్ఞప్తి చేశారు.

ఉప్పల్‌లో భారీ చోరీ..!

48 తులాల బంగారం అపహరణ

ఉప్పల్: హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. సుమారు 48 తులాల బంగారాన్ని దొంగలు అపహరించారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..




ఉప్పల్ న్యూ భరత్ నగర్‌లో నివాసం ఉంటున్న గంగం భాస్కర్ రెడ్డి, బాలమణి దంపతులు సోమవారం మధ్యాహ్నం కొమురవెల్లికి వెళ్లారు. మంగళవారం ఉదయం పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో వెంటనే చుట్టుపక్కల వారిని పిలిచి పరిశీలించగా చోరీ జరిగిన విషయం వెలుగుచూసింది. సమాచారం అందుకున్న ఇంటి యాజమాని వెంటనే బయలుదేరి ఇంటికి వచ్చి పరిశీలించారు. సుమారు 48 తులాల బంగారం, 1.5 కేజీల వెండి, రూ.3.5 లక్షల నగదు చోరీకి గురైనట్లు ఉప్పల్ పోలీసులకు ఇంటి యజమాని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పులివెందులలో కూటమి అభ్యర్థుల ప్రభంజనం..

జగన్ కంచుకోట బద్దలు

కడప: వైకాపా అధినేత జగన్ కంచుకోటను తెదేపా బద్దలు కొట్టింది. కడప జిల్లా పులివెందులలో కూటమి అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారు. నియోజకవర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకుగాను 64 ఏకగ్రీవమయ్యాయి. 7 జడ్పీటీసీ స్థానాలకుగాను 3 ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. రాష్ట్రంలో పరిషత్ (జడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు ఇవాళ మధ్యాహ్నం ముగిసింది. ఒకే నామినేషన్ దాఖలైన చోట ఏకగ్రీవాలుగా ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రకటిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి మండలంలో 18 ఎంపీటీసీలకు గాను 17 ఏకగ్రీవమయ్యాయి. తెదేపా 15, భాజపా, జనసేన ఒక్కో స్థానంలో ఏకగ్రీవమైనట్లు



రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దీంతో మండలంలోని అల్లిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానానికి మాత్రమే ఎన్నిక జరగనుంది. పులివెందుల మండలంలోని ఐదు ఎంపీటీసీ స్థానాల్లో తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. వేముల మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లో తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చక్రాయపేట మండలంలోని 9 ఎంపీటీసీల్లోనూ తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. తొండూరు మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లోనూ తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింహాద్రిపురం మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లోనూ తెదేపా అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

సంపాదకీయం

ఆమెకు 41.. అతనికి 20.. పెళ్లికి అడ్డొస్తుందని

ప్రియురాలి దారుణహత్య

ఉంగుటూరు: వివాహానికి అడ్డొస్తుందని ప్రియురాలిని హత్య చేసి మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కేసును ఏలూరు జిల్లా చేబ్రోలు పోలీసులు ఛేదించారు. ఈ కేసులో



ఉంగుటూరు మండలం రాపులపర్రుకి చెందిన గండికోట అజయ్‌కుమార్ (20)ను అరెస్టు చేశారు. మంగళవారం చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. రావులపర్రుకి చెందిన సంధ్యారాణి (41) తన భర్తతో కలిసి స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు అదే గ్రామానికి చెందిన డ్రైవర్‌గా పనిచేస్తున్న గండికోట అజయ్ పరిచయమయ్యాడు. ఇది కాస్తా.. వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇటీవల అజయ్‌కి తన మరదలితో వివాహం చేయడానికి కుటుంబ సభ్యులు నిశ్చయించారు. ఈ నేపథ్యంలో సంధ్యారాణితో సంబంధాన్ని కొనసాగించడానికి అజయ్ నిరాకరించాడు. దీంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. తామిద్దరం కలిసి ఉన్నప్పటి ఫొటోలను సంధ్యారాణి బయటపెట్టవచ్చని భావించిన అజయ్.. ఆమెను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ఇటీవల హైదరాబాద్ వెళ్లిన అజయ్ అక్కడ కత్తి కొనుగోలు చేసి స్వగ్రామం వచ్చాడు. తాడేపల్లిగూడెంలో కారును అద్దెకు తీసుకుని.. ఈనెల 23న సంధ్యారాణిని కారులో ఎక్కించుకుని నాచుగుంట రెవెన్యూలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమె మెడపై కత్తితో పలుమార్లు పొడిచి హత్య చేశాడు. అనంతరం మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. సంధ్యారాణి మృతదేహంపై ఉన్న బంగారు ఆభరణాలు, ఆమె ఫోన్ తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. అదే రోజు సంధ్యారాణి కనిపించట్లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ బీట్ అధికారి రాజేశ్ ద్వారా సమాచారం అందుకున్న చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చనిపోయిన మహిళను అదృశ్యమైన సంధ్యారాణిగా గుర్తించారు. నిడమర్రు సీఐ రజనీ కుమార్ పర్యవేక్షణలో చేబ్రోలు ఎస్సై, గణపవరం ఎస్సై మణికుమార్‌తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు అజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని బంగారు ఆభరణాలు, హత్య చేయడానికి వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

ఆర్నబ్ తుఫాన్ పునరావాస శిబిరాల్లో ఆహారం, తాగునీరు సిద్ధం చేయండి..!!

రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వీలైనంత త్వరితగతిన పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఈదురు గాలుల కారణంగా పడిపోయిన చెట్లు, హోర్డింగులతో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని మార్గనిర్దేశం చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

పులివెందల నుంచే ప్రజాస్వామ్య

పరిరక్షణ సమరం!

కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటింగ్ రోజు నేనే బూతులోకి వస్తా : పోలింగ్‌కు ముందు రోజు పులివెందలకు వస్తానని, ఓటింగ్ రోజున తాను కూడా బూతులోకి వెళ్లి ఓటు వేస్తానని జగన్ ప్రకటించారు.అన్యాయం



చేయడానికి వస్తే రండి.. ఎంతమంది వస్తారో చూస్తాం. మేం చేయి మడిచాం.. ఇక రండి, ఎంతమంది వస్తారో అంటూ సవాల్ విసిరారు. గట్టిగా తలపడదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో అందరికీ పోటీ చేసే అవకాశం కల్పించాలని, ప్రజలు ఎవరికి ఓటు వేస్తే వారే గెలవాలని స్పష్టం చేశారు.

నామినేషన్ కేంద్రాల వద్దే అడ్డంకులా..?.. గతంలో పోలింగ్ బూత్‌ల వద్ద రిగ్గింగ్ గురించి వినేవాళ్లమని, ఇప్పుడు నామినేషన్ కేంద్రాల వద్దే అడ్డంకులు సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. నామినేషన్ పత్రాలను లాక్కోవడం,చించేయడం, పరిశీలన పేరుతో తిరస్కరించడం ద్వారా ప్రత్యర్థులను పోటీకి దూరం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

పులివెందలలో సగం వార్డులకే పోటీ : పులివెందలలో 40 మున్సిపల్ వార్డులు ఉండగా, కేవలం 20 వార్డులకే నామినేషన్లు వేయగలిగామని జగన్ పేర్కొన్నారు. ఏడు జడ్పీటీసీ స్థానాలకు గాను నాలుగు చోట్ల మాత్రమే పోటీ చేసే పరిస్థితి కల్పించారని ఆరోపించారు. కడప జిల్లాలో 39 జడ్పీటీసీ స్థానాలకు గాను 17 చోట్ల పోటీ లేకుండా చేశారని, ఆరు చోట్ల నామినేషన్లు వేయనివ్వలేదని, మరో 11 చోట్ల పరిశీలన పేరుతో నామినేషన్లు తిరస్కరించారని విమర్శించారు. నామినేషన్ల సందర్భంగా తమ పార్టీ అభ్యర్థులను పోలీసులు అడ్డుకున్నారని, లాఠీచార్జి చేశారని, కాల్పుల్లో ఇద్దరికి గాయాలయ్యాయని జగ న్ ఆరోపించారు. పులివెందలలో 924 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయ డాన్ని ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల స్పందన వెలువడాల్సి ఉంది.

మహిళా అభ్యర్థులకు అండగా ఉందాలి : ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లతో పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థులకు అడ్డంకులు ఎదురవుతున్నాయని జగన్ అన్నారు. మహిళలను అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించేయడం వంటి ఘటనలు జరిగాయని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాల ద్వారా మహిళలు, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని వివరించారు.

కార్యకర్తలే పార్టీకి బలం : కార్యకర్తల సంక్షేమం, వారి సమస్యలు తన సమస్యలేనని జగన్ పేర్కొన్నారు. అరెస్టులు, కేసులు, వేధింపులు తమకు కొత్త కాదని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతామని అన్నారు. కార్యకర్తలపై అన్యాయం జరిగితే అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు కాకుండా రాజ్యాంగానికి అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం : సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. పులివెందల నుంచే ప్రారంభమయ్యే ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని ప్రకటించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఎవరు ప్రజలకు మంచి చేశారో ప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత

సీసీ కెమెరాలతో నిరంతర నిఘా: ఎస్పీ సతీష్‌కుమార్







ధర్మవరం, అక్టోబరు 27, అమరావతి వెలుగు :

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ధర్మవరంలోని సమస్యాత్మక ప్రాంతాలతో పాటు బీఎస్ఆర్ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు. స్థానిక ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల భద్రత పర్యవేక్షణకు ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఓటర్లను బెదిరించినా, ప్రలోభాలకు గురిచేసినా, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో

2.56 లక్షల మందికి పింఛన్లు

పుట్టపర్తి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించి 2,56,883 మంది పింఛనుదారులకు రూ. 113.69 కోట్ల పింఛన్లు పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం 4,101 మంది సిబ్బందిని నియమించారు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ చేపట్టనున్నారు. ఉదయం 6 గంటల నుంచే పంపిణీ ప్రారంభించాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీ

వెన్నపూసపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

అనంతపురం, అక్టోబరు 27, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు యల్లనూరు మండలంలోని అత్యంత సమస్యాత్మక గ్రామమైన వెన్నపూసపల్లిలో మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసులు, కేంద్ర పారామిలిటరీ బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఎస్సై రామాంజినేయరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, సమస్యాత్మక ప్రాంతాల్లో మార్చ్ సాగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, ఓటర్లను ప్రలోభపెట్టినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెనుకొండలో

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

పెనుకొండ, అక్టోబరు 27, అమరావతి వెలుగు : రానున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం



ఉదయం పెనుకొండ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ శివప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. అల్లర్ల నియంత్రణ పరికరాలు, భద్రతా సామగ్రితో పోలీసులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కవాతు నిర్వహిం చారు. ఎన్నికల సమయంలో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, పోలీసులపై నమ్మకాన్ని కల్పించడం, శాంతి భద్రతలను పరిరక్షించడం, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అడ్డుకోవడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశమని డీఎస్పీ తెలిపారు. ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐలు శేఖర్, రాజ్‌కుమార్, శివరాముడు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సుధాకర్‌యాదవ్, రాఘవయ్య, రవికుమార్, రమేష్, రాజకుల్లాయప్ప, వలితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

40 ఏళ్ల తర్వాత తిమ్మంపల్లిలో టీడీపీకి

ఏకగ్రీవ విజయం

తాడిపత్రి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : తిమ్మంపల్లి ఎంపీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత



ఈ గ్రామంలో టీడీపీ అభ్యర్థి ఏకగ్రీవ విజయం సాధించడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సొంత గ్రామమైన తిమ్మంపల్లిలో ఈ పరిణామం చోటుచేసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. మండలాల ఏర్పాటు అనంతరం ఈ ప్రాంతంలో కాంగ్రెస్, ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఆధిపత్యం కొనసాగించినట్లు స్థానికంగా చర్చ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎంపీటీసీ స్థానాన్ని టీడీపీ అభ్యర్థి రామలక్ష్మి ఏకగ్రీవంగా దక్కించుకోవడం స్థానిక రాజకీయ సమీకరణాల్లో ఆసక్తికర పరిణామంగా నిలిచింది. ఈ విజయంపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

అర్నాబ్ తుఫాన్ హెచ్చరిక..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నెల్లూరు, అక్టోబరు 27, అమరావతి వెలుగు : జిల్లాకు అర్నాబ్ తుఫాన్ హెచ్చరిక ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివ సించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశు సంవర్ధక, మున్సిపల్ తదితర శాఖల



అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు... తుఫాన్, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు నెల్లూరు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాల కారణంగా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు 0861-2331261, 79955 76699 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. కంట్రోల్ రూంలో సిబ్బంది 24 గంటల పాటు విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

వేగేశ్వరపురంలో వైసీపీ నుంచి ఇద్దరు

మహిళా ఎంపీటీసీ అభ్యర్థులు

అభ్యర్థులకు పార్టీ మండేట్లు అందజేసిన కొవ్వూరు ఇన్‌చార్జి తలారి వెంకట్రావు

తాళ్లపూడి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : మండలం లో వేగేశ్వరపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు ఎంపీటీసీ స్థానాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరు మహిళా అభ్యర్థులు పోటీ చేస్తు న్నారు. ఎంపీటీసీ-1 అభ్య ర్థిగా వేములూరి సుగుణ, ఎంపీటీసీ-2 అభ్యర్థిగా మాదేపల్లి కనకరత్న ప్రభకు కొవ్వూరు నియోజ కవర్గ వైసీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు పార్టీ మండేట్లు అందజేశారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, కురసా ల సతీష్ మద్దతుతో అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భం గా తలారి వెంకట్రావు మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ఇద్దరు మహిళలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.అభ్యర్థులు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమకు అవకాశం కల్పించి ప్రజాసేవ చేసే బాధ్యతను అప్పగించాలని గ్రామ ప్రజలను కోరారు. ఇద్దరు అభ్యర్థులకు గ్రామంలో ప్రజల నుంచి స్పందన లభిస్తోందని వైసీపీ శ్రేణులు వెల్లడించాయి.



సమస్యాత్మక గ్రామాల్లో ఎస్పీ ఆధ్వర్యంలో

ఫ్లాగ్‌మార్చ్

కనగానపల్లి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కనగానపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన తూముచర్ల, బద్దలాపురంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పోలీసు బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు. గ్రామాల్లోని రౌడీషీటర్లు, సమస్యలు సృష్టించే వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడికి లోనుకాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. పర్యటనలో భాగంగా చిన్నారులతో మాట్లాడి చాక్లెట్లు అందించారు. కార్యక్రమంలో డీఎస్పీలు జగన్నాథ్‌రాజు, శ్రీనివాసులు, సీఐలు మహమ్మద్, లింగన్న, ఎస్ఐ రిజ్వాన్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





కూటమి గెలుపు మన అందరి బాధ్యత

ఎమ్మెల్యే పులివర్తి నాని

రౌడీయిజం చేస్తే సహించను ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటూ వెల్లడి

చిన్నగొట్టిగల్లు, అక్టోబరు 27, అమరావతి వెలుగు : స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఎంపీటీసీలు జడ్పిటిసిలు పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండలంలో కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎంపీటీసీ, అభ్యర్థులను గెలిపించి పార్టీ జెండాలను విజయకేతనం ఎగరవేయాలన్నారు.ప్రశాంతంగా ఉన్న పల్లెలో రాజకీయ జోక్యం చేసుకొని రౌడీయిజం తో అధికారం చలాయించాలని చూస్తే సహించేది లేదన్నారు. వైసిపి పార్టీ నాయకుల కార్యకర్తలను ప్రలోభాలకు లొంగదని హితవు పలికారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి ఎటువంటి డొక ఉండదని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఎంపీపీ అభ్యర్థిగా బెల్లంకొండ గుణసుందరి, జడ్పిటిసి అభ్యర్థిగా దేవర మనోహర అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు పది రూపాయలకే ఫిజియోథెరపీ వైద్యం..!

శ్రీలక్ష్మీ రిహాబిలిటేషన్ సెంటర్ సేవలకు ఏపీఎంసీ చైర్మన్ ప్రశంసలు

దాతలు, చందాలు లేకుండానే ఏళ్ల తరబడి సేవలు.. డాక్టర్ కోణంకి శ్రీధర్ చౌదరికి ప్రత్యేక అభినందనలు

అనంతపురం, అక్టోబరు 27, అమరావతి వెలుగు : పేదలకు అందుబాటులోవైద్యసేవలుఅందించడమే లక్ష్యంగా, తెల్ల రేషన్ కార్డుదారులకు కేవలం పది రూపాయలకే ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్న శ్రీలక్ష్మీ రిహాబిలిటేషన్ సెంటర్ సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి ప్రశంసించారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శ్రీలక్ష్మీ ఎముకలు, నరాలు, ఫిజియోథెరపీ వైద్య పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలోని వివిధ వైద్య విభాగాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవల గురించితెలుసుకున్నారు. సిబ్బందితో చర్చించి కేంద్రం నిర్వహణ, సేవల వివరాలను అడిగి



తెలుసుకున్నారు.ఎలాంటి దాతల సహాయం, చందాలు లేకుండానే అనేక సంవత్సరాలుగా పేదలకు తక్కువ ఖర్చుతో ఫిజియోథెరపీ సేవలు అందించడం కేంద్రం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో ఖరీదైన వైద్యం పొందలేని పేదలకు ఈ సేవలు ఎంతోఉపయోగకరంగాఉంటున్నాయని కేంద్రం ప్రతినిధులు వివరించారు.ఈ సందర్భంగా కేంద్రంలో సేవలందిస్తున్న డాక్టర్ కోణంకి శ్రీధర్ చౌదరిని డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. కేంద్రాన్ని సందర్శించి సేవలను పరిశీలించినందుకు శ్రీలక్ష్మీ రిహాబిలిటేషన్ సెంటర్ యాజమాన్యం, సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు వైద్యసేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

26, 27 వార్డుల్లో వైసీపీ ఇంటింటి ప్రచారం

పుట్టపర్తి, అక్టోబరు 27, అమరావతి వెలుగు :









పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.



అభ్యర్థులు పుల్లారెడ్డి గారి నాగిరెడ్డి, పుల్లారెడ్డి గారి సాయిలీలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రచారానికి వచ్చిన నాయకులకు స్థానికులు పూల వర్షంతో, మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని శ్రీధర్‌రెడ్డి కోరారు. వైసీపీ హయాంలో పుట్టపర్తిలో అభివృద్ధి జరిగిందని, తమ పార్టీకి మరోసారి అవకాశం కల్పిస్తే నిలిచిపోయిన పనులను వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల వేళ.. మద్యం దుకాణాలు బంద్

పుట్టపర్తి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నవంబరు 1న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అక్టోబరు 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబరు 1వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. అలాగే నవంబరు 3న ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి సంబంధిత ప్రాంతాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. సంబంధిత ప్రాంతాల్లోని మద్యం దుకాణాల నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.



37వ వార్డులో కూటమి అభ్యర్థులకు మద్దతుగా
ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

కదిరి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని 37వ వార్డులో కూటమి మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. నవంబరు 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ అర్షియా భానుతోపాటు 37వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎస్. రూపకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో స్థానికులు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికారు. వార్డులో ప్రజలతో మమేకమవుతూ కూటమి అభ్యర్థుల విజయానికి ఎమ్మెల్యే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.



పెనుకొండలో ఉషశ్రీ చరణ్...
ఇంటింటా ప్రచారం

పెనుకొండ, అక్టోబరు 27, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వాల్మీకి శ్రీనివాసులు (జంపు శ్రీనివాసులు), కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఆమె ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను కలిశారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను
తనిఖీ చేసిన కలెక్టర్

కదిరి, అక్టోబరు 27, అమరావతి వెలుగు : ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు కదిరి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని, ఓట్ల లెక్కింపు కోసం సిద్ధం చేసిన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు, పొరపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే సిబ్బందికి తాగునీరు, షామియానాలు, క్యూ లైన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు కేంద్రంలో టేబుళ్ల ఏర్పాటు, కౌంటింగ్ ఏజెంట్లకు కల్పించాల్సిన వసతులు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఓటింగ్, లెక్కింపు కేంద్రాల్లో 24 గంటలూ సీసీ కెమెరాల నిఘా ఉండేలా చూడాలని, పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించా రు. కేంద్రాలకు వచ్చే సిబ్బందికి అవసరమైన సహాయం అందించేందుకు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో కదిరి ఆర్డీవో కళావతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, తహసీల్దార్ రెడ్డి శేఖర్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్







పుట్టపర్తి, అక్టోబరు27, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కును వినియో గించుకునేందుకు పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. ఓటు వేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు చేసిన ఏర్పాట్లు, ఓటు వేసే విధానంపై మున్సిపల్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నవంబర్ 1న ఎన్టీఆర్ భరోసా..
పింఛన్ల పంపిణీ..

2,74,798 మంది లబ్ధిదారులకు రూ.123.52 కోట్ల నిధులు

అనంతపురం, అక్టోబరు 27, అమరావతి వెలుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శ్రీ అనంతపురం జిల్లాలో అక్టోబర్ 2026 నెలకు సంబంధించి 2,74,798 మంది పింఛనుదారులకు రూ.123.52 కోట్ల ప్రభుత్వ నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్టోబర్ 30వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వచ్ఛ గ్రామం, వార్డు సచివాలయాల ద్వారా పింఛన్ల పంపిణీ ప్రారంభం కానుంది. పింఛనుదారులు తమ ప్రాంతాల్లోని సచివాలయ సిబ్బందిని సంప్రదించి పింఛన్లు పొందవచ్చని అధికారులు సూచించారు. అక్టోబర్ 30న పింఛను తీసుకోలేని లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయంలో పింఛను అందుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. పింఛన్ల పంపిణీ కార్యక్రమం నవంబర్ 5వ తేదీ వరకు కొనసాగనుంది. మొదటి రోజున పింఛను పొందలేని వారికి నవంబర్ 5వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాలు, సంబంధిత సిబ్బంది ద్వారా పింఛన్లు అందజేయనున్నారు. ఉదయం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పింఛన్ల పంపిణీ చేపట్టేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అవినీతిపరుల నుంచి అనంతపురాన్ని
కాపాడుకోవాలి

అనంతపురం, అక్టోబరు 27, అమరావతి వెలుగు : కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే నగర ప్రజలకు జవాబుదారీగా ఉంటామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని 27, 28, 29, 49, 50 డివిజన్లలో మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి పాలనలో భూకబ్జాలు, దందాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రజాసేవ పేరుతో నగరాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల ఆస్తులకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.





బీజేపీ అభ్యర్థిని ఓడించాలి... అనంతపురం మేయర్ అభ్యర్థి అజేష్‌బాబును ఓడించాలని సీపీఐ సీనియర్ నాయకుడు జగదీష్ పిలుపునిచ్చారు. 49, 50 డివిజన్లలో వైఎస్సార్‌సీపీ, సీపీఐ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ సాధించిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. నగరంలో మతసామరస్యం కాపాడాలంటే వైఎస్సార్‌సీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



అనంతపురం అభివృద్ధే లక్ష్యంగా
ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో విడుదల

అనంతపురం, అక్టోబరు 27, అమరావతి వెలుగు : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో అనంతపురం నగరాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోను విడుదల చేసింది. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి అజేష్ యాదవ్, ఎమ్మెల్సీ రమాదేవి, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ తదితర కూటమి నాయకులు పాల్గొని మేనిఫెస్టోను విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు సమష్టిగా ముందుకు సాగుతున్నారు.



రాప్తాడులో టీడీపీ జోరు.. 24 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం
కక్కలపల్లి కాలనీలో వైసీపీకి షాక్.. 15 మంది టీడీపీలో చేరిక

రాప్తాడు , అక్టోబరు 27, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతోంది. ఆరు మండలాల పరిధిలో 24 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రామగిరిలో ఏడు, చెన్నేకొత్తపల్లిలో ఐదు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల్లో నాలుగేసి, కనగానపల్లిలో మూడు, రాప్తాడులో ఒక స్థానం ఏకగ్రీవమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీలు అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారిని సత్కరించి అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. మరోవైపు, అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ ఎంపీటీసీ-3 పరిధికి చెందిన 15 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే పరిటాల సునీత వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కొత్తగా చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.



Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576